అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేసుకోవద్దు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 355 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 18 డిసెంబర్ 2025


# ఢిల్లీలోనే సిఎం రేవంత్ మకాం

## - అక్కడే ఉండడంతో రాజకీయంగా చర్చలు



**హైదరాబాద్,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ సీఎం రేవంత్ హస్తినలో మూడు రోజుల నుంచి మకాం వేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళడం కొత్తకాదు, పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రుల్ని కలవడమూ కొత్త కాదు.. మరి ఇప్పుడే ఎందుకు ప్రత్యేకంగా అక్కడే ఉండిపోవడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ హైదరాబాద్ టూర్ ముగిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్ళిపోయారు. మ్యాచ్ చూడ్డానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి ఉప్పల్ స్టేడియం నుంచే నేరుగా ఢిల్లీ వెళ్ళిపోయారు. ఓట్‌చోరీ అంటూ 14న అక్కడ రామ్ లీలా మైదానంలో పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ముఖ్యులతో కూడా భేటీ అయ్యారు. ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేడు. ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతోందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందుకు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి . హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మిగతా2లో...

### మీ ప్రజాస్వామ్య ప్రయాణం

## అభినందనీయం

సింహాల గడ్డపై అడుగిడడం...సొంత గడ్డపై ఉన్నట్లుంది

ఇథియోపియా పార్లమెంటులో మోదీ ప్రసంగం



**న్యూఢిల్లీ,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇథియోపియా ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. 140 కోట్ల భారతీయ ప్రజల తరపున స్నేహపూర్వక సోదరభావ శుభాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల జాతీయ మిగతా2లో...

## 20,21 తేదీల్లో రెండ్రోజులు ఉపరాష్ట్రపతి పర్యటన

### - ఏర్పాట్లను ఆరా తీసిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత ఉప రాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ హైదరాబాద్ లో ఈనెల 20 ,21 తేదీల్లో పర్యటించనున్నారు. డిసెంబర్ 20 వ తేదీన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకొని అక్కడ నుండి నేరుగా రామోజీ ఫిలిం సిటీ కి వెళ్తారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌ల మిగతా2లో...



## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

### - ద్రౌపది ముర్మకు స్వాగతం పలికిన గవర్నర్, డిప్యూటి సిఎం






## మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం అందజేత

### - శ్రీచరణికి రూ.2.5 కోట్ల చెక్‌ను అందజేసిన మంత్రి నారా లోకేష్

**అమరావతి,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళల వన్డే ప్రపంచ కప్ లో అద్భుత ప్రదర్శన చేసిన రాష్ట్రానికి చెందిన మహిళా క్రికెటర్ శ్రీచరణికి కూటమి ప్రభుత్వం రూ.2.5 కోట్ల నగదు ప్రోత్సహకాన్ని అందజేసింది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణిని కలిసిన విద్య, మిగతా2లో...

# స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

**● ఆ ఐదుగురు పార్టీ మారినట్లు రుజువు లేదు ● తెల్లం, బండ్ల, గూడెం, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి బిఆర్ఎస్ సభ్యులే ● అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ సంచలన తీర్పు**



**హైదరాబాద్,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్యేలు పార్టీ మారానడానికి ఎలాంటి ఆధారాలు లేవు.. అందువల్ల వారిని అనర్హులుగా ప్రకటించలేమని తెలంగాణ తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన మిగతా2లో...

## ముగిసిన పంచాయితీ సమరం

- మూడు విడతల్లో ఎన్నికలు పూర్తి
- మూడో విడతలోనూ కాంగ్రెస్ ఆధిక్యం
- బలమైన ప్రతిపక్షంగా పోటీ ఇచ్చిన బిఆర్ఎస్
- 22న సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణం
- పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగించిన ఇసి




**హైదరాబాద్,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతు దారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, మిగతా2లో...




## జర్మనీలో రాహుల్ పర్యటన

### మ్యూనిచ్‌లో బిఎండబ్ల్యూ ప్లాంట్ సందర్శన

### తయారీరంగం బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచన

**బెర్లిన,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** జర్మనీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన బిజీబిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మ్యూనిచ్‌లోని బీఎండబ్ల్యూ ప్లాంట్‌ను రాహుల్ గాంధీ సందర్శించారు. మిగతా2లో...

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ది

### గ్రామపాలన పడకేయడంతో ఒటుతో సమాధానం

### తూప్రాన్ మండల సర్పంచ్‌లతో హరీష్ రావు



**సిద్దిపేట,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని.. రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపు యార్డులు అన్నీ మూలకు పడ్డాయని తెలిపారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. బుధవారం నాడు గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలనికి చెందిన పలువురు సర్పంచ్‌లను హరీష్

మిగతా2లో...

# ఢిల్లీలోనే సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృధ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు.

ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు డుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్‌ఆర్బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం. తర్వాత కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు. అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని కూడా వివరించారు. ఇకపోతే బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. ఆమెకు డిప్యూటి సిఎం భట్టి స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించాలి. కానీ ఢిల్లీలోనే ఉండిపోవడంతో రాలేకపోయారు. ఎవరి అనుమానాలు ఎలా ఉన్నా.. ఈ మూడ్రోజులు అక్కడే ఎందుకు మకాం వేశారన్న దానిపై అనుమానాలు కలుగుతూనే ఉన్నాయి.

# స్పీకర్ ప్రసాద్ కుమార్ పంచతంత్రం

(మొదటి పేజీ తరువాయి)

విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన సభాపతి.. బుధవారం ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించి గరువారం తీర్పు వెలువడనుంది. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్..బుధవారం ఐదుగురు ఎమ్మెల్యేల కేసులో తీర్పును వెలువరించారు.పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది.

# ముగిసిన పంచాయితీ సమరం

(మొదటి పేజీ తరువాయి)

నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 7 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1564, భారత రాష్ట్ర సమితి 756, భాజపా 134, ఇతరులు 339 సర్పంచ్ స్థానాల్లో గెలుపొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు పంచాయితీల్లో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది. ఉదయం 7నుంచి 1 గంటవరకు పోలింగ్ జరగగా, 2 గంటల నుంచి కౌంటింగ్ మొదలు పెట్టారు. పలు గ్రామాల్లో ఇంకా కౌంటింగ్ కొనసాగుతోంది. మూడు దశలతో పంచాయితీ సమరం ముగిసింది. గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. ఈ నెల 22న సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణం చేస్తారు. దీంతో గ్రామాల్లో పాలన ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మూడో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్, మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. గడువు ముగిసే సమయానికి క్యూలైన్‌లో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,752 సర్పంచ్ స్థానాలకు, 28,410 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అయితే.. మధ్యాహ్నం 1 గంటల వరకు 80.78శాతం పోలింగ్ నమోదయ్యింది. సర్పంచ్ ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించిన వెంటనే, తదుపరి ప్రక్రియగా ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. సర్పంచ్ ఫలితం తేలిన తర్వాత, నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారి సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికను పూర్తి చేసారు. మెజారిటీ గ్రామాల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.

# జర్మనీలో రాహుల్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అందులోని తాజా మోడల్ కార్లు, ఎలక్ట్రిక్ బైక్‌లు.. ఎం సీరిస్, బీఎండబ్ల్యూ ఐఎస్3, రూల్స్ రాయిస్ తదితర వాహనాలను ఆయన పరిశీలించారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తయారీ రంగంపై దృష్టి పెట్టాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ కేంద్ర వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేసి ఆయన.. కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీఎస్ 450 సీసీ మోటర్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఇది భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉందన్నారు. తయారీ రంగం.. బలమైన ఆర్థికాభివృద్ధికి వెన్నుముక వంటిందని అభివర్ణించారు. కానీ విచారం ఏమింటే.. భారత్‌లో మాత్రం ఈ తయారీ రంగం అనేది తగ్గిపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాలంటే.. మనం మరిన్ని ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు.పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 15 నుంచి 20వ వరకు జర్మనీ రాజధాని బెర్లిన్ వేదికగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు. ాహుల్ చేస్తున్న ఈ పర్యటనపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. ఒక వైపు పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతుండగా.. ఆయన విదేశాలకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించింది. దేనికి ప్రాధాన్యత ఇవ్వల్లో రాహుల్‌కు తెలియదని ఆ పార్టీ అభిప్రాయపడింది. అంతేకాదు.. లీడర్ ఆఫ్ పర్యటన్, లీడర్ ఆఫ్ పార్టీయింగ్ అని వ్యాఖ్యానించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఆయన పర్యటనపై బీజేపీ ఈ సందర్భంగా విమర్శలు గుప్పించింది. బీజేపీ విమర్శలపై రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ కాస్తా ఘాటుగా స్పందించారు. అయితే 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం.. జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టింది. దీనికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెట్టింది. తాజాగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పేరును మార్చేసింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ చరిత్ర నుంచి గాంధీ, నెహ్రూల పాత్ర చెరిపేసే కుట్ర జరుగుతుందంటూ కాంగ్రెస్ పార్టీ మండిపడింది. నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఇక పార్లమెంట్ శీతకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియను న్నాయి. ఈ సమావేశాల చివరి మూడు రోజులు సభ్యులంతా సభకు హాజరు కావాలంటూ ఇప్పటికే ఆ పార్టీ విప్ జారీ చేసింది. మరి ఆ జాబితాలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పేరు లేక పోవడం గమనార్హం.

# ఢిల్లీ కాలుష్యంపై మరోమారు సుప్రీం సీరియస్

## టోల్ ప్లాజాలు మూసేయాలని ఆదేశం

**న్యూఢిల్లీ,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడుతోంది. స్వచ్ఛమైన గాలి లేక నరకయాతన పడుతున్నారు. బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. నగర వాసులు ఆందోళనలు చేపడుతున్నారు. ఇంకోవైపు పార్లమెంట్ వేదికగా విపక్ష నాయకులు కూడా పోరాటం చేస్తున్నారు. అయినా కూడా సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. తాజాగా ఈ వ్యవహారంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కూడా సీరియస్ అయింది. కాలుష్యాన్ని నియంత్రించడానికి అధికారులు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు పూర్తిగా విఫలమయ్యాయంటూ మందలించింది. టోల్ ప్లాజాల దగ్గర ట్రాఫిక్ రద్దీ, పెరుగుతున్న వాయు కాలుష్యానికి తీవ్రమైన ఆందోళన కలిగించే అంశాలుగా పేర్కొంది. తక్షణమే టోల్ ప్లాజాలను మూసేయాలని



ఆదేశించింది. తాత్కాలిక నష్టాలను పౌర సంస్థతో భర్తీ చేసుకోవచ్చని సూచించింది. కాలుష్య నియంత్రణ కోసం తాత్కాలిక లేదా స్వల్ప కాలిక చర్యలు కాకుండా దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం పాఠశాలలను మూసివేయడం, ఆన్‌లైన్ తరగతులను అనుమతించడంపై సవాళ్లు సహా పిల్లలపై కాలుష్యం ప్రభావంపై దాఖలైన పిటిషన్లను విచారించిన కోర్టు.. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఇటువంటి చర్యలు తాత్కాలిక ఉపశమనం కల్పించడానికి ఉద్దేశించిన మధ్యంతర విధాన నిర్ణయాలు అని పేర్కొంది. శీతాకాలంలో పాఠశాలలు 10 నుంచి 15 రోజులు మూసివేయబడతాయని ధర్మాసనం తెలిపింది. ఏ కారణంతోనైనా ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ ప్రభుత్వం తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి మాట్లాడుతూ.. పాత వాహనాలు కాలుష్య స్థాయిలను మరింత దిగజారుస్తున్నాయని తెలిపారు.

# హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి

**హైదరాబాద్,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు చేరుకున్నారు. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్కానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖుల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

# మీ ప్రజాస్వామ్య ప్రయాణం అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి)

గీతాలు.. ప్రజల్లో మాతృభూమి పట్ల గర్వాన్నీ, దేశభక్తినీ ప్రేరేపిస్తాయని కొనియాడారు. ఇథియోపియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సింహాల దేశంలో అడుగుపెట్టడం పట్ల తన సొంత గడ్డపైనే ఉందన్న భావన కలుగుతోందన్నారు. తన స్వస్థలమైన గుజరాత్ కూడా సింహాలకు నిలయం కావడమే ఇందుకు కారణమని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగించిన పార్లమెంట్లలో ఇది 18వది కావడం విశేషం.ఈ సందర్భంగా.. భారత జాతీయ గేయమైన 'వందేమాతరం', ఇథియోపియా జాతీయ గేయం రెండూ మాతృభూమిని తల్లిగా సూచిస్తాయని మోదీ అభివర్ణించారు. మన వారసత్వం, సంస్కృతి, ప్రకృతి అందాల పట్ల గర్వపడటమే కాకుండా.. దేశాన్ని పరిరక్షించేందుకు అవి మనల్ని ప్రేరేపిస్తాయని మోదీ పేర్కొన్నారు. తనకు లభించిన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారాన్ని వినయంతో స్వీకరిస్తున్నట్టు తెలిపారు. భారతీయుల తరఫున ఈ గౌరవాన్ని చేతులు జోడించి దేశ గౌరవాన్ని చాటుకున్నారాయన. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక సారూప్యతలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ఇథియోపియాలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలూ ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇరు దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలు కాబట్టి పరస్పర సహకారం అందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ద్వైపాక్షిక సంబంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యంగా వృద్ధి చేయాలని తాము నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ రెండు దేశాలు వాతావరణంతో పాటు స్ఫూర్తినీ పంచుకుంటాయని ఈ సందర్భంగా మోదీ తెలిపారు.

# మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం అందజేత

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్వయంగా ఆమెకు చెక్ ను అందజేశారు. కడప జిల్లాకు చెందిన శ్రీచరణి అంతర్జాతీయ క్రికెట్ లో రాణిస్తున్నారు. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించింది. రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని కేటాయించింది. డిగ్రీ పూర్తయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగాన్ని కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడా శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఎన్ఆర్ కాలేజీకి నాగార్జున 2కోట్ల విరాళం

**విజయవాడ,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ సినీనటుడు అక్కినేని నాగార్జున బుధవారం కృష్ణా జిల్లా గుడివాడలో ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల కోసం అక్కినేని కుటుంబం తరుఫున రూ.2 కోట్లను అందజేశారు. నాగార్జున మాట్లాడుతూ మనుషులు శాశ్వతం కాదని, మనం చేసే పనులు శాశ్వతమని అన్నారు. తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు చదువుకోకపోయినా వేల మందికి బంగారు భవిష్యత్‌ను ఇచ్చారని పేర్కొన్నారు. 1959 సంవత్సరంలో రూ.లక్ష విరాళం అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సోదరి నాగసుశీల,మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎమ్మెల్యే వెనిగండల్ల రాము,కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి

(మొదటి పేజీ తరువాయి)

అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే ఫలితాలు వచ్చాయని... ప్రజల తీర్పు చూసి కాంగ్రెస్ నాయకులకు షాక్ తగిలిందన్నారు. మొదటి దఫా ఫలితాలు చూసి షాక్ అయ్యారని.. రెండో దఫా ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. ఇక ఈ రాత్రి వచ్చే మూడో దశ ఫలితాలు కూడా కాంగ్రెస్ పార్టీనీ నిరాశపరచక తప్పదని అన్నారు. ఈ ఓటమి భయంతోనే ఇప్పుడు డబ్బు సంచులు పట్టుకొని హైదరాబాద్ నుంచి బయలుదేరారని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు ఢిల్లీలో అవార్డులు ఇస్తే తెలంగాణ పల్లెల పేర్లు లేకుండా జాబితా ఉండేది కాదని.. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో తెలంగాణకు ఒక్క అవార్డు కూడా రాలేదని అన్నారు. పల్లెలు అపరిశుభ్రంగా మారాయని... కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే పరిస్థితి కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. నాడు కేసీఆర్ ప్రతి నెలా పల్లెలకు నిధులు విడుదల చేసేవారని.. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు బంద్ అయ్యాయన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులను మాజీ మంత్రి హెచ్చరించారు. దాడులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.బిఆర్ఎస్‌లో గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకోవాలని చూసినా కుదరదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని గుర్తుంచుకోవాలని..వారు బెదిరింపులకు లొంగరని స్పష్టం చేశారు. దేశం వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా వెళ్తోందని.. బహుశా మరో ఆరు నెలల్లోనో ఏడాదిలోనో ఎన్నికలు రావచ్చని చెప్పుకొచ్చారు. రెండేళ్లలో కచ్చితంగా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గెలిచిన సర్పంచులంతా ధైర్యంగా ఉండాలని.. మళ్ళీ గ్రామాలకు మంచి రోజులు వస్తాయని... అభివృద్ధి పథంలో గ్రామాలన్నీ ప్రయాణిస్తాయని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# 20,21 తేదీల్లో రెండ్రోజులు ఉపరాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొని అక్కడ నుండి లోక్ భవన్ లో రాత్రి బస చేస్తారు. 21 వ తేదీ ఉదయం కన్హా శాంతి వనంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకొని న్యూఢిల్లీ తిరిగి వెళ్తారు. ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. బందోబస్తు ఏర్పాట్లు, ఉప రాష్ట్రపతి ప్రయాణించే మార్గంలో రహదారుల నిర్వహణ, ప్రోటోకాల్ తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. ఉప రాష్ట్ర పతి పర్యటనకు ఏ విధమైన లోటు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేసుకోవద్దు

**• తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీ సాయి శ్రీ**





**హన్మకొండ,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** అపరిచిత వ్యక్తులు, సామాజిక మాధ్యమాల్లో గాని తమ వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేసుకోవద్దని సైబర్ సెక్యూరిటీ ఎస్పీ తెలియజేశారు. "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమంలో భాగంగా సైబర్ సెక్యూరిటీవి వరంగల్ కమిషన్ విభాగం ఆధ్వర్యంలో బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ సైబర్ సెక్యూరిటీవింగ్ డైరెక్టర్ షికా గోయల్ ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా సైబర్ నేరాలపై ప్రజలతో పాటు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతోందని ఈ డిజిటల్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరిగా ఉండాలని తెలుపుతూ, డిజిటల్ అరెస్ట్, లోన్ యాప్ లు, పెట్టుబడి మోసాలు, మ్యాట్రిమోనీ, ట్రేడింగ్ యాప్స్ ద్వారా సైబర్ నేరగాళ్ళు ఏవిధంగా మోసాలకు పాల్పడటం జరుగుతుంది. అలాగే ఇలాంటి సైబర్ మోసగాళ్ల భారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ఎస్పీ వివరించడంతో పాటు, ఒక వేళ ఎవరైనా సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోతే తక్షణమే 1930 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, అదేవిధంగా http://www.cybercrime.gov.in వెబ్ సైట్ చేయవచ్చని సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోయిన అనంతరం చర్యలు తీసుకోవడం కాకుండా వారు మోస పోకుండా ముందుగానే మీరు అప్రమత్తంగా వుంటే ఇలాంటి సైబర్ నేరాలకు చెక్ పెట్టగలమని ఎస్పీ తెలియచేసారు. అనంతరం సైబర్ నేరాల పట్ల ఏవిధంగా అప్రమత్తం వుండాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. సైబర్ సెక్యూరిటీ వింగ్ వరంగల్ విభాగం డీఎస్పీ గిరి కుమార్, ఇన్స్పెక్టర్లు యాసిన్, అశోక్ కుమార్, కళాశాల ప్రిన్స్ పాల్ ప్రకాష్, ఎస్.ఐలు చరణ్ కుమార్, శివ కుమార్, ఎస్.బి.ఐ ప్రాంతీయ మేనేజర్ అబ్దుల్ రహీమ్ షేక్, తో పాటు కళాశాల హెచ్.ఓ. డి లు ఇతర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అసిస్టెంట్ ప్రొఫెసర్,కొట్టే శైలజకి డాక్టరేట్





**హన్మకొండ,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (కిట్స్ డబ్ల్యూ) లోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ (ఈసీఐఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పని చేస్తున్న కొట్టే శైలజ, ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు లోని కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) పీహెచ్డీ డిగ్రీ ని ప్రదానం చేసినది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి సగర్వంగా తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రెస్ నోట్లో, కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ కొట్టే శైలజ తన సాంకేతిక పిహెచ్డి థీసిస్ను డెవలప్మెంట్ ఆఫ్ ఇంటెలిజెంట్ హెల్త్కేర్ సిస్టమ్ ఉపయోగించి మెషిన్ లెర్నింగ్ అండ్ డీప్ లెర్నింగ్ అప్రోచెస్ ఫర్ ఈఈజీ-బేస్డ్ ఎమోషన్ డిటెక్షన్ అనే పేరుతో ఆంధ్రప్రదేశ్ గుంటూరులోని కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ పరీక్షల విభాగానికి సమర్పించారు. గుంటూరు లోని కె.ఎల్ ఇ ఎఫ్ లోని ఈ సీ ఎం. విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ జె. ఆర్.కె. కుమార్ దబ్బకుటి పర్యవేక్షణ లో తన పరిశోధనను విజయ వంతంగా కొనసాగించారు. అభివృద్ధి చేయబడిన ఈ ఈ జీ -ఆధారిత భావోద్వేగ గుర్తింపు వ్యవస్థ భావోద్వేగ మరియు మానసిక ఆరోగ్య పరిస్థితులను ముందస్తుగా గుర్తించడానికి వీలు కల్పిస్తుంది. సకాలంలో వైద్య జోక్యం మరియు మెరుగైన జీవన నాణ్యతకు మద్దతు ఇస్తుంది ముఖ్యం గా నాడీ సంబంధిత వ్యాధులు మరియు మానసిక ఆరోగ్య పర్య వేక్షణకు అనుకరణలు ఉపయోగించినారు. ఆమె సాంకేతిక పత్రాలు, ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ మరియు సమావేశాలలో పేటెంట్ ను కూడా ప్రచురించింది అని సగర్వంగా తెలుపుతూ ముగించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి. కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, హుస్నాబాద్ ఫార్మర్ ఎమ్మెల్యే, కిట్స్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ అండ్ ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యుడు, అల్లూరి సత్య నారాయణ, రాజు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ఎ ఐ ఆధారిత బయో మీడియల్ సిగ్నల్ ప్రాసెసింగ్ రంగంలో అన్వయించదగిన, సమాజానికి అవసరమైన వినూత్న పరిశోధనలు చేసినందుకు కొట్టే శైలజ ని శుభాకాంక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్ కె వేణుమాధవ్, ప్రొఫెసర్, ఈ సి ఐ ఈ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె. శివాని, అందరూ డీన్లు, వివిధ విభాగాల హెడ్స్, అధ్యాపకులు, సిబ్బంది మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పి. ఆర్.ఓ. డాక్టర్ డి. ప్రభాకరా చారి, కె.ఎల్ ఇ ఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ ద్వారా పి హెచ్ డి నీ పొందడం పట్ల కొట్టే శైలజ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మూడవ విడత పోలింగ్ 85.66 శాతం నమోదు**

**ఓదెల మండలం కొలనూరు జెడ్పీహెచ్ఎస్, పెద్దపల్లి మండలం పెద్ద కాల్వల ఎంపీపీఎస్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూన్యూస్) :** జిల్లాలో నిర్వహించిన మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మూడవ విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓదెల మండలం కొలనూరు జెడ్పీహెచ్ఎస్, పెద్దపల్లి మండలం పెద్ద కల్వల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మూడవ విడత 85 గ్రామ పంచాయతీలకు, 636 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 85.66 % మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 22.50%, 11 గంటలకు 57.21%, 1 గంట వరకు 82.34% పోలింగ్ నమోదైందని, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, వారితో కలిపి మొత్తం పెద్దపల్లి జిల్లాలో మూడవ విడత 85.66% పోలింగ్ నమోదైందని అన్నారు. మూడవ విడత పోలింగ్ నిర్వహించిన పెద్దపల్లి మండలంలో 86.39%, సుల్తానాబాద్ మండలంలో 86.51 శాతం, ఎలిగేడు మండలంలో 83.73%, ఓదెల మండలంలో 84.70% పోలింగ్ నమోదైందని, మొత్తం లక్షా 42 వేల 548 మంది ఓటర్లకు గాను లక్షా 22 వేల 111 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ సందర్భంగా ఓదెల మండలం కొలనూరు జడ్పీహెచ్ఎస్, పెద్దపల్లి మండలం పెద్ద కల్వల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఏసీపీ గజ్జి కృష్ణ, ఆర్వో లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ విజయం.. గ్రామ ప్రజల విజయం: సర్పంచ్ దేవవరపు నాగమణి

## - పెద్ద కోరుకొండి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నాగమణి విజయకేతనం



**కల్లూరు, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పెద్ద కోరుకొండి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా దేవవరపు నాగమణి తన సత్తాను చాటుకున్నారు. గ్రామంలో ప్రతి ఓటరు కూడా నాగమణిని స్వాగతించారని ఆమె తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. నా విజయానికి తోడ్పాటు అయిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది నా విజయం కాదని ఈ విజయం గ్రామ ప్రజలదేనని ఆమె అన్నారు. అంతే కాకుండా రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామానికి సేవచేసే అవకాశాన్ని గ్రామ ప్రజలు కల్పించారని నాకు ఇచ్చిన అవకాశాన్ని తూచా తప్పకుండా నెరవేరుస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపు సత్యనారాయణ, దేవవరపు అభిలాష్, మర్సకట్ల బాలరాజు, అభిలాష్ అనుచరులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో ముందుంటాం: గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్



**ఉప్పల్ డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం బొల్లేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన స్వతంత్ర అభ్యర్థి గోధా రమాదేవి శ్రీనివాస్ గౌడ్ గెలుపొందిన సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆదరించి మా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెట్టుకూరి దినేష్ కుమార్ ,గుడుగుంట్ల వెంకటేష్ ,మద రవి ,గణేష్ నేత ,చెరుకు సాయి రామ్ గౌడ్ తదితరులు పాల్గొనారు.

# బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన నీరుకుళ్ళ సర్పంచ్ అభ్యర్థి తడక నీరజ-శ్రీనివాస్ గెలుపు...

**• మెజార్టీ 372.**



**పరకాల ,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మాజీ శాసనసభ్యులు శ్రీ చల్లా ధర్మారెడ్డి అండ దండలతో ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థి శ్రీమతి తడక నీరజ-శ్రీనివాస్ గారి గెలుపుకు పరకాల నియోజకవర్గం నీరుకుళ్ళ ఇంచార్జ్. కార్పొరేటర్ గద్దె బాబు,తెలంగాణ ఉద్యమ నాయకులు కత్తెరపల్లి దామోదర్, ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తరగల ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు వంగేటి వేణు ఈసంపల్లి కరుణాకర్, సాంబా రావు, తదితరులు ఉన్నారు

# వరంగల్ కమిషనరేట్లో ఎన్నికలు ప్రశాంతం

**• వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**హన్మకొండ,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడు విడతలు ప్రశాంతంగా నిర్వహించ బడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈనెల 11వ తేదీ నుండి మూడు విడతల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయ వంతంగా నిర్వహించడం లో సహకరించిన అభ్యర్థులు, ప్రజలతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు గాను డిసిపి నుండి హెూంగార్డ్ స్థాయికి చెందిన వారు మొత్తం 2వేలకు పైగా పోలీసులు విధులు నిర్వహించారని, ఎన్నికల తేదీలు ఖరారైన నాటి నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కఠినముగా ఎన్నికల నిబంధనలను అమలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా కమిషనరేట్ పరిధిలో మొత్తం ఏడు చెక్పోస్టుల ను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. గ్రామాల్లోను ముమ్మరంగా తనిఖీ నిర్వహించడం ద్వారా నేటి వరకు 6లక్షల74వేల రూపాయలతో పాటు,128 కేసుల్లో సుమారు 12 లక్షల42 వేల రూపాయల విలువ గల మద్యం సీసాలు, 49 కేసుల్లో ఒక లక్ష 27వేల రూపాయల విలువగల 343 లీటర్ల గుడుంబాతో పాటు ఒక లక్ష 23వేల రూపాయల విలువ గంజాయిని పోలీసులు వివిధ ప్రాంతాల్లో స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎన్నిక సందర్భంగా లైసెన్స్ కలిగి వున్న మొత్తం 156 తుపాకులను స్వాధీనం చేసుకోవడంతో పాటు, గతంలో ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వ్యక్తులు రౌడీ షీటర్లు, అనుమానస్పద వ్యక్తులకు సంబంధించి 432 కేసుల్లో మొత్తం 2,638 మందిని బైండోవర్ చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

# ఎల్డర్ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని




**హన్మకొండ,డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం సెంటినరి బాప్టిస్ట్ చర్చ్లో నిర్వహించిన ఎల్డర్స్ క్రిస్మస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు, పాస్టర్లతో కలిసి కేక్ కట్ చేసి పెన్షనర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి రిటైర్డ్ ఉద్యోగులు అందించిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలకు, అన్ని వేళల అండగా ఉంటుందని స్పష్టం చేశారు. స్థానికంగా క్రిస్టియన్ సోదర, సోదరీ మణులకు ఎటువంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి తాను పూర్తి స్థాయిలో సహకరించేందు కు సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో క్రిస్టియన్ సంఘ నాయకులు, పాస్టర్లు, రిటైర్డ్ ఉద్యోగులు మరియు పలువురు స్థానికులు పాల్గొన్నారు.



# బాల వివాహాల నిరోధక చట్టంపై అవగాహన...




**కరీంనగర్,డిసెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):** " బాల్ వివాహ్ ముక్త్ భారత్ " వంద రోజుల ప్రణాళికలో భాగంగా కరీంనగర్లోని ఓల్డ్ హైస్కూల్లో బుధవారం రోజున బాల వివాహాల నిరోధక చట్టం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు చట్టంలోని అంశాలపై, వివాహ వయసు, అర్హతపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి సాదినేని రమేష్ ప్రధానోపాధ్యాయురాలు వసుంధర, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి: శ్రీవాణి చౌదరి



**హైదరాబాద్ డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళలు రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో ముందుండాలని హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం డైరెక్టర్ శ్రీవాణి చౌదరి అన్నారు. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా భాగ్యనగర్ మహిళా సంఘం తరపున అధ్యక్షురాలు ఉప్పల నిర్మల, సెక్రెటరీ ప్రశాంతి గుప్త ఆధ్వర్యంలో శ్రీవాణి చౌదరి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సమాజంలో మనకు గుర్తింపు ఉంటుందని, రాజకీయంగా మహిళలు ముందుండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రాజకీయంగా సమాన పదవులు ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో భారతమ్మ, చికోటి సరోజ, బ్రహ్మలక్ష్మి, నాగలక్ష్మి, పావని తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం డాక్టర్ హిజాబ్ తొలగించిన సీఎం నితీష్ కుమార్ క్షమాపణ చెప్పాలి

**- ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రెటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్**



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ముస్లిం మహిళ డాక్టర్ అని చూడకుండా హిజాబ్ ను తొలగించటం అన్యాయమని, ఇలాంటి దిగజారుడు పనిచేసిన సీఎం నితీష్ కుమార్ ముస్లిం సమాజానికి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రెటరీ హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మోయిజోద్దీన్ ఖాదిరి యూసుఫ్ మాట్లాడుతూ సీఎం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ఆయుష్ వైద్యులకు నియామక పత్రాలను అందజేస్తున్న సమయములో ఆయుష్ డాక్టర్ గా నియమకమైన నుస్రత్ పర్వీన్ బురా?లో హిజాబ్ తోని వచ్చిన ఆమెను బలవంతముగా ఆమె ముఖముపై ఉన్న హిజాబ్ ను తొలగించి సీఎం హోదాలో నితీష్ కుమార్ చేసిన పని సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. సీఎం హోదాకు నితీష్ కుమార్ కళంకం తీసుకొచ్చారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన మహాత్మానగర్, చింతగుట్ట సర్పంచులు...





**మానకొండూర్,డిసెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్, శంకరపట్నం మండలం చింతగుట్ట సర్పంచ్ కర్క చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెండో విడుత పంచాయతీ ఎన్నికల్లో మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పొన్నాల సంపత్ బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థిపై గెలుపొందారు. అయితే ఆయన రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనితీరు, కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నాయకత్వంలో పని చేయాలనే తలంపుతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలో ప్రజా భవన్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే శంకరపట్నం మండలం చింతగుట్ట గ్రామ సర్పంచ్ కర్క చంద్రశేఖర్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వాగౌడ్, పార్టీ నాయకులు కర్క అనంతరెడ్డి, గంగుల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయానికి రాగా, చంద్రశేఖర్ రెడ్డి కి ఎమ్మెల్యేను డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు.

# బిజెపి అభ్యర్థులకు ఓటేసిన గ్రామీణ ప్రజలందరికీ ధన్యవాదాలు...

- 1,2,3 విడత పంచాయతీ ఎన్నికల్లోబీజేపీకి ఆశించిన మేరకు ఫలితాలు వచ్చాయి...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



**కరీంనగర్ జిల్లా,డిసెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ పట్ల విశ్వాసముంచి , 1,2,3 విడత పంచాయితీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను ఆదరించి గెలిపించిన గ్రామీణ ఓటర్లు, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. మూడో విడత ఎన్నికల ఫలితాల అనంతరం గంగాడి కృష్ణారెడ్డి మీడియాకు ప్రకటన విడుదల చేశారు . గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ ల ను దీటుగా ఎదుర్కొని బిజెపి నిలిచిందన్నారు. కాంగ్రెస్ , బిఆర్ఎస్ లు బలపరిచిన అభ్యర్థులు గ్రామీణ ఓటర్లను అనేక ప్రలోభాలకు గురి చేశారని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేసి , అనేక అడ్డదారులు తొక్కిన బిజెపి బలపరిచిన అభ్యర్థులు జిల్లాలోని అనేక గ్రామపంచాయతీల్లో సర్పంచులుగా , వార్డు సభ్యులుగా, ఉప సర్పంచ్లుగా ఎంతోమంది గెలుపొందారని తెలిపారు. జిల్లా మొత్తం మీద బిజెపి కి ఆశించిన మేరకు ఫలితాలు వచ్చాయన్నారు. ఈ ఫలితాలు బిజెపి గ్రామాల్లో బలంగా ఉందనే దానికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు. ముఖ్యంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. గ్రామంలో ఇన్నేళ్లుగా జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని గ్రామీణ ప్రజలంతా గ్రహించారని తెలిపారు. బిజెపి అభ్యర్థులను గెలిపించిన గ్రామాల ను మరింత అభివృద్ధి చేయించాలనే సంకల్పంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉన్నారని తెలిపారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కూడా బిజెపి శక్తి చాటి చెబుతామన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో హరితహారం మహిళా కార్మికులకు స్వెటర్ల పంపిణీ





**పెద్దపల్లి డిసెంబర్ 17 (పిసి డబ్ల్యూన్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పెద్దపల్లి మున్సిపల్ హరితహారం విభాగానికి చెందిన మహిళా కార్మికులకు స్వెటర్లను పంపిణీ చేశారు. పట్టణ పచ్చదనం, పరిశుభ్రత కోసం నిరంతరం కష్టపడుతున్న మహిళా కార్మికులకు చేయూతగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్ మెతుకు తిరుపతి %-% మమత గార్ల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వారి సహకారంతో మొత్తం 11 మంది హరితహారం మహిళా కార్మికులకు స్వెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ బోడకుంట రాంకిషన్ మాట్లాడుతూ, సమాజ హితం కోసం అంకితభావంతో పనిచేస్తున్న కార్మికులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజోపయోగ కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు లయన్ మెతుకు తిరుపతి %-% మమత గార్లతో పాటు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఇమిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ వేల్పుల రమేశ్, మైక్రో క్యాబినెట్ మెంబర్ లయన్ బెల్లంకొండ జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు, లయన్ మట్ట రాంరెడ్డి, లయన్ ఎలుగూరి వరాహ గిరి, మాజీ కౌన్సిలర్ సాబీర్ ఖాన్, మున్సిపల్ అధికారులు, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సుడా చైర్మన్ ఆధ్వర్యంలో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్‌లను కలిసిన సర్పంచులు





**కరీంనగర్,డిసెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇటీవల గెలిచిన కరీంనగర్ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ లను కలిశారు. మంత్రులు గెలిచిన సర్పంచులను అభినందించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అర్హత ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి పథకాలు అమలయ్యే విధంగా చూడాలని సూచించారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ఏఏ గ్రామాలకు ఎన్ని నిధులు అవసరమో అంచనాలు రూపొందించి ఇవ్వాలని సూచించారు. సర్పంచుల గెలుపుకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మంత్రులను కలిసిన వారిలో చర్లభూత్కూర్,చామనిపల్లి,దుబ్బపల్లి బహదూరా?న్ పేట్,జూబ్లీ నగర్, ఎలబోతారం,ఫకీర్ పేట్,చేగుర్తి, నల్లగుంట పల్లె సర్పంచులు ఉపసర్పంచులు ఇరుకుల్ల ఉప సర్పంచ్ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి, పంజాల స్వామి గౌడ్,నాయకులు పెంచాల లక్ష్మణ్ రావు,బుర్ర నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రత్యేక కార్యాచరణతో అభివృద్ధి పక్కా

- నూతన సర్పంచులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి దిశానిర్దేశం.





**మానకొండూర్,డిసెంబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళితే గ్రామాల అభివృద్ధి సత్వరం సాధ్యపడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన పలు మండలాల సర్పంచులు,వార్డు సభ్యులు బుధవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో తనను మర్యాద పూర్వకంగా కలిసేందుకు వచ్చినప్పుడు వారిని శాలువాలతో సత్కరించడమే కాకుండా గ్రామ పంచాయతీల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంపై సర్పంచులు,వార్డు సభ్యులు అనుసరించే విధానాలపై ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలకు పరిమితం కావాలని, గ్రామాల అభివృద్ధి సర్పంచులు, ఉప సర్పంచులు రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పని చేయాలని కోరారు. పంచాయతీ పాలకవర్గాలు ప్రజలతో మమేకం కావాలని కోరారు. గ్రామాల అభివృద్ధి తనవంతు తోడ్పాటునందిస్తానన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఇల్లంతకుంట మండలం సిరికొండ సర్పంచ్ గొడుగు విఠల్, రామోజీపేట సర్పంచ్ చొప్పరి భూమయ్య, అనంతారం సర్పంచ్ ఒల్లాల రజిత, తాళ్లళ్లపల్లి సర్పంచ్ మీసాల కనకరాజు, ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు, మానకొండూర్ మండలం రంగపేట గ్రామ సర్పంచ్ కొత్త రాంరెడ్డి, ఉప సర్పంచ్ వేల్పుల కొమురయ్య, వార్డు సభ్యులు మర్రి రమ్య, గోపు రవళి, గుడాల మహేందర్, మర్రి సంపత్ రావు, రుద్రారం అశోక్, రుద్రారం లక్ష్మణ్, కొత్త శ్రీకాంత్ రెడ్డి, షేక్ కరీంబీ, నిజాయతీగూడెం గ్రామ సర్పంచ్ బోళ్ల సరిత–మురళీధర్,వార్డు సభ్యులు గుర్రం స్వప్న-శ్రీనివాస్, బొలవేణి స్రవంతి–ఓదెలు, గడ్డి అయిలయ్య, తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామ సర్పంచు జింక మారుతి పలు గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నారు. అలాగే కేశవపట్నం గ్రామం సర్పంచుగా ఎన్నికైన రాజేంద్రప్రసాద్ (స్వతంత్ర) కూడా ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, గొల్లపల్లి శ్రీనివాస్, గొడుగు పోచాలు, దాసరి రాజయ్య, బాల కిషన్ రావు, పెంచాల రాజయ్య, ఆకుల బాపురావు, నీరటి మొగిలి, కనుకం రాజేశం, మ్యాదరి తిరుపతి, బాకారపు సమ్మయ్య, సంతోష్, కుమారస్వామి, మారెల్ల నాగిరెడ్డి, రేవెల్లి రాజలింగం, కంకణాల రవీందర్ రెడ్డి, పోలం పోచాలు తదితరులు ఉన్నారు.

# పి.సి.పి.ఎన్.డి.టి. అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహణ



**పెద్దపల్లి డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూన్యూస్):** జిల్లాలో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణను నిరోధించేందుకు గాను పి.సి.పి.ఎన్.డి.టి. అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. వి. వాణిశ్రీ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా డా. వాణిశ్రీ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 33 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయ్యాయని తెలిపారు. ప్రతి నెలా 8 నుండి 10 స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్ని కేంద్రాలు క్రమబద్ధంగా తనిఖీ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ నెలలో కూడా తనిఖీలు నిర్వహించినట్లు వెల్లడించారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం%-%1994 (పి.సి.పి.ఎన్.డి.టి.) ప్రకారం పుట్టబోయే శిశువు లింగాన్ని తెలియజేయడం నేరమని, ఈ నేరానికి పాల్పడినవారికి లేదా చేయమని అడిగినవారికి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000/-ల జరిమానా విధిస్తారని హెచ్చరించారు. జిల్లాలో పి.సి.పి.ఎన్.డి.టి. చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో గర్భిణీలకు చేసే ప్రతి స్కానింగ్‌కు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా ఫారం%-%ఎఫ్ నింపి నమోదు చేయాలని కమిటీ సభ్యులు సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. బి. శ్రీరాములు, పిల్లల వైద్య నిపుణులు డా. రవి, గైనకాలజిస్ట్ డా. శ్రీ నయన, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. రాకేష్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు శ్రీ కె. రాజగోపాల్, జిల్లా మాస్ మీడియా ఉప అధికారి ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

**మూడవ విడతలో 88.84 శాతం పోలింగ్ నమోదు**

**మూడవ విడతలో 2,16,765 మంది తమ ఓటు హక్కు సద్వినియోగం**

**తల్లాడ మండలం పినపాక జెడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని, కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా పోలింగ్ సరళి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మూడవ విడతలో భాగంగా ఏడు మండలాల పరిధిలో 168 గ్రామ పంచాయతీలకు, 1372 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 88.84 శాతం మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 27.45 శాతం, 11 గంటలకు 60.84 శాతం, 1 గంట వరకు 86.65 శాతం పోలింగ్ నమోదైందని, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, వారితో కలిపి మొత్తం ఖమ్మం జిల్లాలో మూడవ విడత 88.84 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. మూడవ విడత పోలింగ్ నిర్వహించిన ఏన్కూర్ మండలంలో 89.50 శాతం, కల్లూరు మండలంలో 90.72 శాతం, పెనుబల్లి మండలంలో 88.98 శాతం, సత్తుపల్లి మండలంలో 87.36 శాతం, సింగరేణి మండలంలో 87.29 శాతం, తల్లాడ మండలంలో 88.14 శాతం, వేంసూర్ మండలంలో 90.63 శాతం పోలింగ్ నమోదైందని, మొత్తం 2 లక్షల 43 వేల 983 మంది ఓటర్లకు గాను 2 లక్షల 16 వేల 765 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని, మొత్తంగా మూడవ విడతలో 88.84 శాతం పోలింగ్ నమోదు అయినట్లు కలెక్టర్ అన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తల్లాడ మండలం పినపాక జెడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షణ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది,టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా...

**• లింగాల గ్రామంలో బిఆర్ఎస్ గెలుపు: సర్పంచ్ వేము కృష్ణ**







**కల్లూరు, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ గా ఎన్నికైన వేము కృష్ణ అన్నారు. మండల పరిధిలో లింగాల గ్రామంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవరపల్లి నాగప్రసాద్ తనయుడు పట్టాభి సారధ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేము కృష్ణ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా నా గెలుపు కృషి చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అన్నారు. సర్పంచ్ గా ఎన్నికైన వేము కృష్ణ ను శాలువాతో ఘనంగా సన్మానించినారు. సిపిఎం, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు గ్రామ పంచాయతీ ప్రజలకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టాబి ఇంటిలో మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం , బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఖత్మే బుఖారీ ఆధ్యాత్మిక సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**మదర్సా ఇస్లాహుల్ బనాత్ ప్రిన్సిపాల్ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పిలుపు**




**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 29న సోమవారం రాత్రి ఇషా నమాజ్ అనంతరం మదర్సా ఇస్లాహుల్ బనాత్ లో ఆలిం కోర్స్ ను విజయవంతంగా పూర్తిచేసిన యువతులు, మహిళలకు ఖత్మే బుఖారీ చివరి పాఠ్యాంశాన్ని బోధించే ఆధ్యాత్మిక బహిరంగ సదస్సును (జల్సా)ను విజయవంతం చేయాలని మదర్సా ప్రిన్సిపాల్ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ కరీంనగర్ ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. బుధవారం నగరంలో హుస్సేనీ పురలోని మదర్సా ఇస్లాహుల్ బనాత్ లో ఈ ఆధ్యాత్మిక సదస్సు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుప్రసిద్ధ గుజరాత్ దాబెల్ మదర్సా నుంచి మౌలానా, ఖారీ రషీద్ అహ్మద్ అజ్మేరి హాజరవుతున్నట్లు చెప్పారు. మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ శాఖగా మదర్సా ఇస్లాహుల్ బనాత్ బాలికలు, యువతుల కోసం కరీంనగర్ పట్టణంలో స్థాపించి ఆధ్యాత్మిక రంగంలో ఇస్లామిక్ విద్యలో అగ్రగామిగా నిలిపామన్నారు. మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ కరీంనగర్ ముస్లిం సమాజం సేవలో గత 40ఏండ్లుగా ఉన్నత స్థాయిలో సేవలు అందిస్తోందన్నారు. కరీంనగర్ ముస్లిం సమాజం ఆదరాభిమానాలతో, దాతల సహకారంతో ఇతోధికంగా విరాళాలతో ఈ రెండు మదర్సాలు నిర్వహిస్తున్నామన్నారు. ఖురాన్ తర్వాత పెద్ద పుస్తకమైన ఖత్మే బుఖారీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ముస్లింలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. మహిళల కోసం పరదా సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్రమంలో హాఫీజ్ అహ్మద్ హిఫ్జి, అబ్దుల్ రాఫె, తౌహీద్, అబ్దుల్ హమీద్, మహమ్మద్ రఫీ, యూసుఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మీ రుణం తీర్చుకుంటా...

**బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయ కేతనం: సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు**







**కల్లూరు, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నా గెలుపు కోసం చేసిన కృషి మీరు చూపించిన ప్రేమ ఆదరభిమానాలకు జీవితాంతం మీ రుణం తీర్చుకుంటానని సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తన నివాస గృహములో ఆయన మాట్లాడుతూ ఎర్రబోయినపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా నన్ను అఖండ మెజారిటీతో ప్రజలు గెలిపించారని అన్నారు. గతంలో కూడా ఈ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ హవానే కొనసాగిందని అదే రీతిగా నన్ను గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ ఓటర్లందరూ కూడా 523 ఓట్ల స్పష్టమైన మెజారిటీతో గెలిపించారని తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. మా కుటుంబానికి ఈ గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని కల్పించిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా నా విజయానికి కృషి చేసిన సిపిఎం, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో వారి విజయం పట్ల వారి నివాస గృహం వద్ద సంబరాలు జరుపుకోవడంతో సంతోషకరమైన వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా సర్పంచ్ గా ఎన్నికైన పోట్రు శ్రీనివాసరావును, ప్రవీణ్ ను పూలమాలతో శాలువలతో,ఘనంగా సన్మానించారు. పోట్రు ప్రవీణ్ , ఫోట్రు కిరణ్ , మాజీ సర్పంచ్ సింగిశాల పద్మ, సింగిశాల ప్రసాద్, పోట్రు శ్రీను, పొట్రు శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత శిక్షణా కోర్సులు: జిల్లా మహిళా ప్రాంగనాధికారిణి వేల్పుల విజేత



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న పలు శిక్షణా కార్యక్రమాలకు సంబంధించి యువతకు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా మహిళా ప్రాంగనాధికారిణి వేల్పుల విజేత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా 18 నుంచి 35 ఏండ్ల మధ్య వయస్సు కలిగి, ఆసక్తి ఉన్న మహిళా అభ్యర్థులు శిక్షణా కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణలు పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వివరించారు. శిక్షణా కోర్సులకు హాజరయ్యేందుకు ఆసక్తి గల అభ్యర్థులు ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణంలో ఈనెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం జిల్లా మహిళా ప్రాంగణ కార్యాలయాన్ని ప్రత్యక్షంగా సంప్రదించాలని వేల్పుల విజేత కోరారు. **శిక్షణా కోర్సులు, అర్హతలు :** 10వ తరగతి ఉత్తీర్ణతతో 2 నెలలు కమ్యూనిటీ హెల్త్ వర్కర్, 10వ తరగతి ఉత్తీర్ణతతో 2 నెలలు కంప్యూటర్ కోర్సు, 8వ తరగతి ఉత్తీర్ణతతో 2 నెలలు టైలరింగ్, 8వ తరగతి ఉత్తీర్ణతతో 2నెలలు బ్యూటీషియన్ కోర్సులు.

## ఘనంగా పెన్షనర్ డే నిర్వహణ...



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు పెన్షనర్ డే సందర్భంగా డా. బీ.ఆర్. అంబేద్కర్ మెమోరియల్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు పెన్షనర్లను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.కార్యక్రమంలో మాట్లాడిన వక్తలు సమాజ అభివృద్ధికి పెన్షనర్లు అందించిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. వారి అనుభవం యువతకు మార్గదర్శకమని అన్నారు.క్లబ్ అధ్యక్షుడు, కార్యదర్శి, ఇతర పదాధికారులు, సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా నిర్వాహకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని కల్పించారు: సర్పంచ్ కట్టా ధనమ్మ



**కల్లూరు, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో పోచారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మహిళా సర్పంచ్ అభ్యర్థి మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ సతీమణి కట్టా ధనమ్మ ఘన విజయాన్ని సాధించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని గ్రామ ప్రజలు కల్పించారని పోచవరం గ్రామ ప్రజలకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్దే లక్ష్యంగా ప్రజల క్షేమము కోసం నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో గ్రామంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పనులు చేపట్టామని అన్నారు. అందువలన ప్రజలు మమ్మల్ని ఆదరించారని అత్యధికమైన మెజార్టీతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు.

## ఈ విజయం గ్రామ ప్రజలదే...

**సేవ చేసే భాగ్యాన్ని కల్పించారు**

**బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు**



**కల్లూరు, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఈ విజయం గ్రామ ప్రజల దేనిని నూతనంగా సర్పంచిగా ఎన్నికైన జినుగు శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు అన్నారు. మంగళవారం ప్రకటించిన ఎన్నికల ఫలితాలలోమండల పరిధిలో చెన్నూరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జినుగు శ్రీనివాసరావు ఘన విజయము సాధించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు మాట్లాడుతూ సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చొరవతో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చెన్నూరు అభివృద్ధి పథంలో ఉంచిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దేనిని అట్టి అభివృద్ధిని చూసి మరల మాకు సేవ చేసి అవకాశం కల్పించారని అన్నారు. ఈ విజయం గ్రామ ప్రజలు దేనని ఈ విజయాన్ని ప్రజలకు అంకితం చేశారు. చెన్నూరు గ్రామ పంచాయతీ ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాలెపు అనుచరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెన్షనర్ల హక్కులను హరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు






**తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో పెన్షనర్లు**

**ఐకమత్యంతో న్యాయపోరాటంచేసి హక్కులను రక్షించుకుందాం**

**పెన్షనర్ల దినోత్సవసభలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. సుబ్బయ్య, తాళ్లూరి వేణు-పిలుపు**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పెన్షనర్ల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరించి వేస్తున్నాయని, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో పెన్షనర్లు కొట్టుమిట్టాడుతున్నారని, ఐకమత్యంతో న్యాయపోరాటంచేసి హక్కులను పరిరక్షించుకోవాలని పెన్షనర్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. సుబ్బయ్య, తాళ్లూరి వేణు లు పిలుపునిచ్చారు. జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలో నాలుగు శాఖల ఆధ్వర్యంలో రోటరీ నగర్ లోని రాజరాజేశ్వరి దేవాలయ ఫంక్షన్ హాల్ లో పెన్షనర్స్ డే ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ యూనిట్ అధ్యక్షులు పి. బసవరావు అధ్యక్షతన జరిగినసభలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. సుబ్బయ్య తాళ్లూరి వేణులు పాల్గొని మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల హక్కులను హరిస్తూ వారిని అనేక రకాల ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పెన్షనర్స్ డేకు మూలపురుషుడైన డివిస్ నకార సాధించిపెట్టిన పెన్షన్ హక్కును రాను రాను లేకుండా చేస్తున్నారని. నకారా జరిపిన న్యాయ పోరాటాన్ని చేయవలసిన పరిస్థితి నేడు వచ్చిందని అన్నారు. పెన్షన్ హక్కును కాపాడాలని 2025లో పార్లమెంటు ఆమోదించిన ఫైనాన్స్ బిల్లును రద్దుచేసి పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీయొద్దని ఖమ్మం జిల్లా కలెక్టర్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థికశాఖ మాత్యులు నిర్మలా సీతారామన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు పెన్షనర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాలను పంపించడం జరిగిందన్నారు. పెన్షనర్స్ డే ను ఆనందంగా జరుపుకోవాలి కానీ పెన్షనర్లు నేడు ఆందోళనలతో వినతి పత్రాలను పంపించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల హక్కుల రక్షణ చర్యలను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ పెన్షనర్స్ వీరాచారి, హజీ పాషా, షరాబంది, సుదర్శన్, సీతారాం రెడ్డి, పంచాక్షరి తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్ వెంకట్ నారాయణ, ఎస్. పూర్ణచంద్రరావు, సాంబశివరావు, దుర్గాదేవి, జనార్ధన్, జానయ్య, కాజా మొయినుద్దీన్ తో పాటు నగరశాఖల బాధ్యులు బసవరావు, వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, నాగేశ్వరరావు, సిహెచ్ బాబు, దొడ్డ రమేష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భూక్యా సత్యమ్మ బాసు గెలుపు కొల్లాపురం గెలుపు

**- గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భూక్యా సత్యమ్మ బాసు విజయకేతనం**

**- ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నునావత్ కిషన్**




**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భూక్యా సత్యమ్మ బాసు విజయకేతనం ఎగురవేశారని, ఈ విజయం కొల్లాపురం గ్రామ ప్రజల విజయమని ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నునావత్ కిషన్ అన్నారు. నునావత్ కిషన్ ఖమ్మంలో వ్యాపార నిమిత్తం న్యాచురల్ గ్రానైట్ అండ్ మార్బుల్ స్థాపించారు. మహబూబాద్ జిల్లా, గూడూరు మండలం, కొల్లాపురం గ్రామపంచాయతీ ఉన్న ఊరును మరవకుండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలిచిన భూక్యా సత్యమ్మ బాసును నునావత్ కిషన్ శాలువలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఉన్న ఊరును మీ ఆధ్వర్యంలో చాలా గొప్పగా అభివృద్ధి చేస్తూ పనిచేయాలని, అందరిని కలుపుకొనిపోవాలని, ఏ పార్టీ వారైనా అందరూ మనవారే అని భావించాలని అన్నారు. భూక్యా బాసు చాలా కష్టపడి ఎదిగిన్నారని అన్నారు. అందరి బాగోగులు తెలిసినవారన్నారు. ఎవరికి కష్టమొచ్చినా నేనున్నానని భరోసా ఉన్న మనిషికి మీ అందరి ఆదరణతో డిసెంబర్ 14న మంచి మెజార్టీతో గెలిపించినందుకు గ్రామపంచాయతీ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాన్ని అభివృద్ధి చేసి మంచి పేరుప్రఖ్యాతలు సంపాదించాలని ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిషన్ కోనారు. ఈ కార్యక్రమంలో ధారా ప్రేమ్ కుమార్, గుర్రం శ్రీనివాసరావు, షేక్ ఇమామ్, కారం లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్‌ను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ (H-2843) ఖమ్మం జిల్లా నాయకులు**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ H-2843) ఖమ్మం జిల్లా నూతన కమిటీ సభ్యులు బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా జిల్లా బాధ్యతలు చేపట్టిన జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఎన్నికైన విషయాన్ని తెలియజేస్తూ, జిల్లా కలెక్టర్ కి నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు. అనంతరం ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేయడం, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు, మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు తగిన ఎక్స్‌గ్రేషియా, పిల్లల చదువులకు ఆర్థిక సాయం మంజూరు వంటి అంశాలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలంటే జర్నలిస్టులకు భద్రతతో పాటు సంక్షేమం కూడా అవసరమని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమైతే పాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు మరింత చేరువగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జర్నలిస్టులు ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య వారధులని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నిబంధనల మేరకు సాధ్యమైన పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో మీడియా సహకారం ఎల్లప్పుడూ అవసరమని ఆయన తెలిపారు. ఈ భేటీలో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా సెక్రటరీ నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వరరావు, (టీబీజేఏ) జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, కార్యవర్గ సభ్యులు అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, మధు, కె. నాగకృష్ణ, ఎం. కిరణ్, సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ధరల నివేదిక కేంద్రాల (పీఆర్సీఎస్) లక్ష్యాలేంటి..?

**అమలులో లోపాలు, కేంద్రం ప్రణాళిక తెలపండి..?**

**లోక్ సభలో కోరిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి**

**లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర సహాయ మంత్రి వర్మ**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** దేశవ్యాప్తంగా నిత్యావసరాల ధరల పర్యవేక్షణ కోసం ఏర్పాటుచేసిన ధరల రిపోర్టింగ్ సెంటర్ల (పీఆర్సీఎస్) పనితీరుపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం ఈ అంశాన్ని ప్రస్తావించారు. దీనికి కేంద్ర వినియోగదారులు, ఆహార, ప్రజా పంపిణీ శాఖల సహాయ మంత్రి బీఎల్. వర్మ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. **35 నిత్యావసర వస్తువుల రోజువారీ ధరల సేకరణ** కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాల్లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాల ద్వారా 38 నిత్యావసర ఆహార వస్తువుల రోజువారీ ధరలను సేకరిస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. ఈ సమాచారాన్ని ధరల పర్యవేక్షణ విభాగం విశ్లేషించి, అవసరమైన విధాన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. బఫర్ నిల్వల విడుదల, దిగుమతి-ఎగుమతి విధానాల్లో మార్పుల ద్వారా ధరల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. **లక్ష్యాల అమలు దిశగానే...** ప్రైస్ రిపోర్టింగ్ సెంటర్ల ఏర్పాటు లక్ష్యాలు నిర్దేశించిన విధంగానే అమలవుతున్నాయని కేంద్రం స్పష్టం చేసింది. రోజువారీ ధరల నివేదికల ఆధారంగా తీసుకుంటున్న చర్యల వల్ల లక్ష్య సాధనలో ఎలాంటి లోపాలు లేవని మంత్రి వివరించారు.

# 20న నాగండ్ల దీపక్ చౌదరి ప్రమాణ స్వీకారం

**నయాబజార్ కాలేజ్ వద్ద నుండి మంత్రి క్యాంపు కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ**






**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మాన్ని కాంగ్రెస్ కంచుకోటగా మార్చటమే తన లక్ష్యమని నూతనంగా ఖమ్మం నగర అధ్యక్షులుగా ఎన్నికైన నాగండ్ల దీపక్ చౌదరి అన్నారు. అందులో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడినారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... డిసెంబర్ 20న జరగబోయే నూతన నగర అధ్యక్షులు నగండ్ల దీపక్ చౌదరి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా నగరంలో దీపక్ చౌదరి అధ్యక్షతన జరిగే బైక్ ర్యాలీ నియోజకవర్గం స్థాయి సమావేశం కార్యక్రమానికి, సన్నాహక సమావేశంలో నగర కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, అనుబంధ సంఘాల నాయకులు హాజరైనారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ నాయకులు గుత్త వెంకటేశ్వరరావు, మిక్కిలినేని నరేంద్ర చౌదరి, వడ్డెబోయిన నరసింహారావు, ఏలూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరి సైదుబాబు, రాపర్తి శరత్, కన్నం వైష్ణవి ప్రసన్న, నగర కాంగ్రెస్ నాయకులు ముఖ్తార్, కార్పొరేటర్లు చామకూరి వెంకన్న, పల్లెబోయిన చంద్రం, పైడిపల్లి సత్యనారాయణ, పాకలపాటి శేషగిరి, పాలెపు వెంకటరమణ, నగర ఇంచార్జిలు శెట్టి రంగారావు, ఖాదర్ బాబా, పాలకుర్తి నాగేశ్వరరావు, పోట్ల వీరేందర్, ఫరీద్ ఖాద్రి శంకర్ నాయక్, వెంకట్రావు నాయక్, ఓబీసీ, మైనారిటీ, సేవాదళ్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, విప్లవ్ పటేల్, అబ్బాస్, గౌస్, ఎన్.ఎస్.యు.ఐ యశ్వంత్ మహిళా కాంగ్రెస్, ఎండి ఫజల్నాయకులు, చిమ్మపుడి సర్పంచ్ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఐ.ఎన్.టి.యు.సి నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు హాజరయ్యారు. 20న మధ్యాహ్నం స్థానిక నయాబజార్ కాలేజ్ వద్ద నుండి బైక్ ర్యాలీతో ప్రారంభం, మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న సభ ప్రాంగణంలో నిర్వహించ నున్నది. ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, యువనాయకులు తుమ్మల యుగంధర్ పాల్గొంటారని, పెద్దయెత్తున తుమ్మల నాగేశ్వరరావు, యుగంధర్ అన్న అభిమాను లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని దీపక్ చౌదరి పిలుపునిచ్చారు.

# స్పీకర్ తీర్పు రాజ్యాంగవిరుద్ధం: ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్..

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :**
ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ తీర్పు రాజ్యాంగవిరుద్ధమని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. తీర్పుపై పార్టీ నాయకత్వం న్యాయపోరాటం కొనసాగిస్తుందని, అనర్హత పిటిషన్లను స్పీకర్ వేటి ఆధారంగా డిస్మిస్ చేశారో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ సంస్థలను కాంగ్రెస్ ఖూనీ చేస్తోందని, స్పీకర్ నిర్ణయం ఊహించిందేనని వారు మండిపడ్డారు.



# సూర్యకుమార్ ఒక్కడే ఒంటి చేత్తో సిరీస్‌లు గెలిపించగలడు: శివం దూబే కీలక వ్యాఖ్యలు

మరికొన్ని రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ఉండగా టీమిండియాపై ఒత్తిడి పెరుగుతోంది. అందుకు కారణంగా ఇద్దరు స్టార్ బ్యాటర్లు వరుసగా విఫలం కావడమే. ముఖ్యంగా ఓపెనర్ శుభ్‌మన్ గిల్, టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ లను వరుస వైఫల్యాలు వెంటాడుతున్నాయి. ఆల్ రౌండర్ శివమ్ దూబే, ఫామ్ లో లేని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కు మద్దతుగా నిలిచాడు. టీ20 కెప్టెన్ అయిన సూర్యకుమార్ మ్యాచ్ విన్నర్ అని.. అతడు ఒంటరిగా మ్యాచ్ గెలిపించగల బ్యాటర్ అని, సరైన సమయంలో ఫామ్ లోకి వస్తాడని దీమా వ్యక్తం చేశాడు. సూర్యకుమార్ చివరి టీ20 హాఫ్ సెంచరీ అక్టోబర్ 2024లో చేశాడు. ప్రపంచ కప్ నకు రెండు నెలల కంటే తక్కువ సమయం ఉండటంతో ÷ూఐజపై ఒత్తిడి పెరుగుతోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన నాల్గవ టీ20 మ్యాచ్ కు కొన్ని గంటల ముందు దూబే మాట్లాడుతూ.. 'సూర్యపై మాకు నమ్మకం ఉంది. అతడు ఒక్కడే 5 మ్యాచ్ లు గెలిపించగలడు. ఫామ్ లో లేకపోతే అతను మంచి ఆటగాడు కాదని అనలేం. ఒంటి చేత్తో భారత్‌కు విజయాలు అందించగల టాలెంట్ అతడి సొంతం' అన్నాడు. 'అతను అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడు. అతడి గణాంకాలు చూస్తే మీకే తెలుస్తుంది. అవును, ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ పరుగులు బ్యాట్ నుంచి పరుగులు రావడం లేదు. కానీ సరైన సమయంలో అతను ఫామ్ లోకి వస్తాడు. ఏ క్షణంలోనైనా బిగ్ ఇన్నింగ్స్ ఆడగలడు. సూర్య ఓ యోధుడు. అతను పరుగులు చేసినా చేయకపోయినా, మంచి ఆటగాడు. ఎల్లప్పుడూ జట్టు కోసం ఏదైనా చేయాలనుకుంటాడు. అతను చాలా దూకుడుగా ఆడే బ్యాటర్, ఇంకా చెప్పాలంటే 360 డిగ్రీల బ్యాట్స్ మన్' అని శివం దూబే అన్నాడు. వైస్ కెప్టెన్ శుభమన్ గిల్ కూడా ఫామ్ లో లేదు, కానీ అతడు సైతం బెస్ట్ ఓపెనర్, బెస్ట్ బ్యాటర్ అని శివం దూబే అతనిపై కూడా నమ్మకం ఉంచాడు. 'శుభమన్ గిల్ ఒక మంచి ఆటగాడు. ఫామ్ ఉన్నా, లేకపోయినా అతని సగటు, స్ట్రైక్ రేట్ బాగుంటాయి. గత కొన్నేళ్లుగా గిల్ భారతదేశం కోసం మంచి ఇన్నింగ్స్‌లు ఆడుతున్నాడు. ఏ ప్లేయర్ కైనా ఆటలో హెచ్చు తగ్గులు సహజం. కానీ అతను భారతదేశపు అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడన్నది వాస్తవం' అన్నాడు. దక్షిణాఫ్రికా చేతిలో టెస్ట్ సిరీస్ ఓడినా, వన్డే సిరీస్ నెగ్గి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ప్రస్తుతం జరుగుతున్న టీ20 సిరీస్ లో 2-1తో టీమిండియా ఆధిక్యంలో ఉంది. నేడు లక్నో వేదికగా నాలుగో టీ20లో ఇరు జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ భారత్ నెగ్గితే సూర్య సేన సిరీస్ సొంతం చేసుకుంటుంది.



# శతకొట్టిన అలెక్స్ క్యారీ..

ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా పూర్తి ఆధిపత్యం చెలాయిస్తుంది. ఇప్పటికే వరుసగా రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లో గెలిచి 2-0తో ఆధిక్యంలో నిలిచిన ఆసీస్.. అడిలైడ్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లోనూ శుభారంభం అందుకుంది. అలెక్స్ క్యారీ(143 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 106) సెంచరీతో చెలరేగడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 83 ఓవర్లలో 8 వికెట్లకు 326 పరుగులు చేసింది. ఉస్మాన్ ఖవాజా(126 బంతుల్లో 10 ఫోర్లతో 82) హాఫ్ సెంచరీతో రాణించాడు. క్రీజులో మిచెల్ స్టార్క్(33 బ్యాటింగ్)తో పాటు నాథన్ లయన్(0 బ్యాటింగ్) ఉన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(3/29) మూడు వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్, విల్ జాక్స్ రెండేసి వికెట్లు పడగొట్టారు. జోష్ టంగ్‌కు ఓ వికెట్ దక్కింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు ఆశించిన శుభారంభం దక్కలేదు. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో జేక్ వెధరాల్డ్(18) ఔటవ్వగా.. ఆ మరుసటి ఓవర్‌లోనే డేంజరస్ ట్రావిస్ హెడ్(10)ను బ్రైడన్ కార్స్ పెవిలియన్ చేర్చాడు. ఈ పరిస్థితుల్లో మార్నస్ లబుషేన్, ఉస్మాన్ ఖావాజా ఆచితూచి ఆడి మరో వికెట్ పడకుండా తొలి సెషన్‌ను ముగించారు. దాంతో ఆసీస్ 94/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ తొలి ఓవర్‌లోనే మార్నస్ లబుషేన్(19)ను ఆర్చర్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. అదే ఓవర్ మూడో బంతికి కామెరూన్ గ్రీన్(0) డకౌట్ చేశాడు. ఐపీఎల్‌లో రికార్డ్ ధర పలికిన గ్రీన్.. మరుసటి రోజే తీవ్రంగా నిరాశపర్చాడు. అలెక్స్ క్యారీతో కలిసి ఉస్మాన్ ఖవాజా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. 81 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సెంచరీ దిశగా సాగిన అతన్ని విల్ జాక్స్ పెవిలియన్ చేర్చాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 91 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.



క్రీజులోకి వచ్చిన అలెక్స్ క్యారీ, జోష్ ఇంగ్లీస్ మరో వికెట్ పడకుండా రెండో సెషన్‌ను ముగించారు. దాంతో ఆసీస్ 194/5 స్కోర్ వద్ద టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లో మరింత సాధికారికంగా బ్యాటింగ్ చేసి ఈ జోడీ వేగంగా పరుగులు చేసింది. హాఫ్ సెంచరీ దిశగా సాగిన జోష్ ఇంగ్లీస్‌ను టంగ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. కెప్టెన్ ప్యాట్ కమిన్స్(13) తీవ్రంగా నిరాశపర్చాడు. మిచెల్ స్టార్క్ సాయంతో అలెక్స్ క్యారీ 135 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ ఇద్దరి మరో వికెట్ పడకుండా తొలి రోజు ఆటను ముగించారు.

# సత్తా చాటిన సర్పంచ్ అభ్యర్థులు




**కల్లూరు, డిసెంబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండలంలో 23 గ్రామపంచాయతీలలో సర్పంచ్ వార్డ్ మెంబర్లకు సంబంధించిన ఎన్నికలు మంగళవారం జరిగాయి. పేరువంచ గ్రామపంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి కీసర నిర్మల మోహన్ రెడ్డి తమ సమీప ప్రత్యర్థులపై విజయ దంక మోగించారు. కొర్లగూడెం గ్రామపంచాయతీ ఉమ్మడి అభ్యర్థిగా గ్రామ పెద్దలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మోదుగు నాగజ్యోతి తన ప్రత్యర్థిపై భారీ మెజార్టీతో గెలుపొందారు. తెలగవరం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి ఎలమందల విజయలక్ష్మి 49 ఓట్లతో మెజార్టీ సాధించారు. పోచారం గ్రామపంచాయతీ నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కట్ట ధనమ్మ తన ప్రత్యర్థి పై 350 మెజార్టీతో గెలుపొందారు. ఓబుల్ రావు బంజర గ్రామపంచాయతీ నుండి మాలోత్ అనురాధ కాంగ్రెస్ అభ్యర్థిగా 497 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. ఎర్రబోయినపల్లి గ్రామం నుండి సిపిఎం పార్టీ బలపరచిన బిఆర్ఎస్ అభ్యర్థి పోట్రు శ్రీనివాసరావు 523 ఓట్లతో తమ ప్రత్యర్థి పై గెలుపొందారు. పాయపూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కోలేటి శ్రీను తమ సమీప ప్రత్యర్థి పై 17 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. యజ్ఞ నారాయణపురం గ్రామపంచాయతీ నుండి టిడిపి, బిఆర్ఎస్ ఉమ్మడి అభ్యర్థిగా కంచపోగు సుజాత తన ప్రత్యర్థిపై విజయం సాధించారు. లక్ష్మీపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా రవీంద్ర నాయక్ తమ సమీప అభ్యర్థి పై విజయం సాధించారు. రఘునాథ గూడెం కాంగ్రెస్ అభ్యర్థిగా కుక్క సుధారాణి రానా తన ప్రత్యర్థిపై184 ఓట్లతో మెజార్టీతో గెలుపొందారు. చంద్రుపట్ల గ్రామంలో సిపిఎం, టిడిపి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిని కాటంనేని విజయలక్ష్మి తమ సమీప అభ్యర్థి పై గెలుపొందారు. గోకవరం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గూగులోత్ శ్రీనివాసరావు 125 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి వేము కిష్ణ తన ప్రత్యర్థి పై 150 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. ముచ్చారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా శీలం కోటేశ్వరి ఘన విజయం సాధించారు. ముగ్గువెంకటపురం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ బలపరిచిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి వడ్లమూడి బేబీ స్వరాజ్యలక్ష్మి 250 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. బత్తులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా గుగులోతు ఉమారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నారాయణపురం గ్రామపంచాయతీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వెన్నవల్లి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా ఖమ్మంపాటి లక్ష్మి తమ సమీప అభ్యర్థి పై 150 ఓట్లతో గెలుపొందారు. ఎర్ర బంజర బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గుగులోత్ శీను 165 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. మర్లపాడు గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాచబండి కృష్ణ తన ప్రత్యర్థులపై 68 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పెద్ద కోరుకొండు కాంగ్రెస్ అభ్యర్థిగా దేవరపు నాగమణి తన ప్రత్యర్థి పై విజయడంక మోగించారు. చెన్నూరు సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి జునుగు శ్రీనివాసరావు తన ప్రత్యర్థి పై 96 ఓట్లతో విజయం సాధించారు. చిన్న కోరుకొండి గ్రామం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా బూదాటి గీత నారపురెడ్డి తమ సమీప ప్రత్యర్థి పై 8 ఓట్లతో విజయం సాధించారు.

# గుజరాత్ టైటాన్స్ పూర్తి జట్టు ఇదే



రేసన్ హోల్డర్ (రూ.7 కోట్లు), అశోక్ శర్మ (రూ.90 లక్షలు),టామ్ బాంటన్ (రూ.2 కోట్లు), పృథ్వీరాజ్ యర్రా (రూ.30 లక్షలు), ల్యూక్ వుడ్ (రూ.75 లక్షలు). రిటెన్షన్స్: అనుజ్ రావత్, ÷-లగెన్ ఫిలిప్స్, గుర్నూర్ సింగ్ బ్రార్, ఇషాంత్ శర్మ, జయంత్ యాదవ్, జోస్ బట్లర్, కగిసో రబాడ, కుమార్ కుశాగ్రా, మానవ్ సుతార్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ అర్షద్ ఖాన్, నిశాంత్ సింధు, ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిశోర్, రాహుల్ తెవాతియా, రషీద్ ఖాన్, సాయి సుదర్శన్, షారుక్ ఖాన్, శుభ్‌మన్ గిల్, వాషింగ్టన్ సుందర్.పంజాబ్ కింగ్స్ పూర్తి జట్టు ఇదేసూపర్ కునెలి (రూ.3 కోట్లు), బెన్ డ్వార్షుయిస్ (రూ.4.4 కోట్లు),ప్రవీణ్ దూబె (రూ.30 లక్షలు). రిటెన్షన్స్: అర్షదీప్ సింగ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, హర్నూర్ పన్ను, హర్‌ప్రీత్ బ్రార్, లాకీ ఫెర్గూసన్, మార్కో యాన్సెన్, మార్కస్ స్టొయినిస్, మిచ్ ఓవెన్, ముషీర్ ఖాన్, నేహాల్ వధేరా, ప్రభ్‌సిమ్రన్ సింగ్, ప్రియాంశ్ ఆర్య, పైలా అవినాష్, శశాంక్ సింగ్, శ్రేయస్ అయ్యర్, సుర్యాంశ్ షెడ్గే, విష్ణు వినోద్, వైశాక్ విజయ్‌కుమార్, జేవియర్ బార్ట్‌లెట్, యశ్ ఠాకూర్, యుజ్వేంద్ర చాహల్.సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి జట్టు ఇదేలియామ్ లివింగ్‌స్టోన్ (రూ.13 కోట్లు), సలీల్ అరోరా (రూ.1.5 కోట్లు), శివంగ్ కుమార్ (రూ.30 లక్షలు), సాకిబ్ హుస్సేన్ (రూ.30 లక్షలు), ఓంకార్ తర్మలే (రూ.30 లక్షలు), అమిత్ కుమార్ (రూ.30 లక్షలు), ప్రఫులే హింగే (రూ.30 లక్షలు), క్రెయిన్స్ (రూ.30 లక్షలు), శివమ్ మావి (రూ.75 లక్షలు). రిటెన్షన్స్: అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, బ్రైడన్ కార్స్, ఎషాన్ మలింగ, హర్ష్ దూబె, హర్షల్ పటేల్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, జయ్‌దేవ్ ఉనద్కత్, కమిందు మెండిస్, నితీశ్ కుమార్ రెడ్డి, పాట్ కమిన్స్, స్మరన్ రవిచంద్రన్, ట్రావిస్ హెడ్, జిషన్ అన్సారీ.÷ూజస్థాన్ రాయల్స్ పూర్తి జట్టు ఇదేవి బిష్ణోయ్ (రూ.7.4 కోట్లు), ఆడమ్ మిల్నే (రూ.2.4 కోట్లు), సుశాంత్ మిశ్రా (రూ.90 లక్షలు), విఘ్నేష్ పుతుర్ (రూ.30 లక్షలు), యశ్ రాజ్ పుంజా (రూ.30 లక్షలు), రవి సింగ్ (రూ. 95 లక్షలు), అమన్ రావు (రూ.30 లక్షలు), బ్రిజేష్ శర్మ (రూ.30 లక్షలు), కుల్‌దీప్ సేన్ (రూ.75 లక్షలు). రిటెన్షన్‌లు: ధ్రువ్ జురెల్, డొనావన్ ఫెరీరా (ట్రేడ్), జోఫ్రా ఆర్చర్, క్వేనా మఫాకా, లువాన్ డ్రే ప్రిటోరియస్, నాంద్రీ బర్గర్, రవీంద్ర జడేజా (ట్రేడ్), రియాన్ పరాగ్, సామ్ కరన్ (ట్రేడ్), సందీప్ శర్మ, షిమ్రోన్ హెట్‌మయర్, శుభమ్ దూబె, తుషార్ దేశ్‌పాండే, వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్, యుధ్వీర్ చరక్. ÷ూయల్ ఛాలెంజర్స్ బెంగళూరువెంకటేశ్ అయ్యర్ (రూ.7 కోట్లు), జాకబ్ డఫీ (రూ.2 కోట్లు),సాత్విక్ దేస్వాల్ (రూ.30 లక్షలు), మంగేశ్ యాదవ్ (రూ.5.2 కోట్లు), జోర్డాన్ కాక్స్ (రూ.75 లక్షలు), విక్కీ ఓస్త్వాల్ (రూ.30 లక్షలు), విహాన్ మల్హోత్రా (రూ.30 లక్షలు), కాన్షిక్ చౌహాన్ (రూ.30 లక్షలు). రిటెన్షన్స్: అభినందన్ సింగ్, భువనేశ్వర్ కుమార్, దేవ్‌దత్ పడిక్కల్, జాకబ్ బెతెల్, జితేశ్ శర్మ, జోష్ హేజిల్‌వుడ్, కృనాల్ పాండ్య, నువాన్ తుషార, ఫిల్ సాల్ట్, రజత్ పాటిదార్, రసిఖ్ దార్ సలామ్ , రొమారియో షెఫర్డ్, సుయాశ్ శర్మ, స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్, విరాట్ కోహ్లీ, యశ్ దయాళ్.ముంబయి ఇండియన్స్ పూర్తి జట్టు ఇదేక్వింటన్ డికాక్ (రూ.కోటి), డానిష్ మలేవార్ (రూ.30 లక్షలు), మహ్మద్ ఇజార్ (రూ. 30 లక్షలు), అథర్వ అంకోలేకర్ (రూ. 30 లక్షలు), మయాంక్ రావత్ (రూ. 30 లక్షలు). రిటెన్షన్స్: అల్లా ఘజన్‌ఫర్, అశ్వనీ కుమార్, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, హార్దిక్ పాండ్య, జస్‌ప్రీత్ బుమ్రా, మయాంక్ మార్కండే (ట్రేడ్), మిచెల్ శాంట్నర్, నమన్ ధీర్, రఘు శర్మ, రాజ్ అంగద్ బావా, రాబిన్ మింజ్, రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్‌టన్, శార్దూల్ ఠాకూర్ (ట్రేడ్), షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (ట్రేడ్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్, విల్ జాక్స్.దిల్లీ క్యాపిటల్స్ పూర్తి జట్టు ఇద్గే÷న్ డకెట్ (రూ.2 కోట్లు), డేవిడ్ మిల్లర్ (రూ.2 కోట్లు), అకిబ్ నబీ (రూ.8.4 కోట్లు), పాథుమ్ నిశాంక (రూ.5 కోట్లు), లుంగి ఎంగిడి (రూ.2 కోట్లు), పృథ్వీ షా (రూ.75 లక్షలు), సాహిల్ పరేఖ్ (రూ.30 లక్షలు), కైల్ జేమిసన్ (రూ.2 కోట్లు). రిటెన్షన్స్: అభిషేక్ పోరెల్, అజయ్ మండల్, అశుతోష్ శర్మ, అక్షర్ పటేల్, దుష్మంత చమీర, కరుణ్ నాయర్, కేఎల్ రాహుల్, కుల్‌దీప్ యాదవ్, మాధవ్ తివారీ, మిచెల్ స్టార్క్, ముకేశ్ కుమార్, నితీష్ రాణా (ట్రేడ్), సమీర్ రిజ్వీ, టి. నటరాజన్, త్రిపురణ విజయ్, ట్రిస్టన్ స్టబ్స్, విప్రాజ్ నిగమ్.కోల్‌కతా నైట్‌రైడర్స్ పూర్తి జట్టు ఇదేకామెరూన్ గ్రీన్ (రూ. 25.20 కోట్లు), ఫిన్ అలెన్ (రూ. 2 కోట్లు), తేజస్వి సింగ్ (రూ. 3 కోట్లు), మతీశ పతిరన (రూ.18 కోట్లు), ముస్తాఫిజుర్ రెహ్మాన్ (రూ. 9.2 కోట్లు), టిమ్ సీఫెర్ట్ (రూ. 1.5 కోట్లు), ప్రశాంత్ సోలంకి (రూ. 30 లక్షలు), కార్తీక్ త్యాగి (రూ. 30 లక్షలు), రాహుల్ త్రిపాఠి (రూ. 75 లక్షలు), సార్థక్ రంజన్ (రూ. 30 లక్షలు), దక్ష్ కమ్రా (రూ. 30 లక్షలు), రచిన్ రవీంద్ర (రూ. 2 కోట్లు), ఆకాశ్ దీప్ (రూ. 1 కోటి).రిటెన్షన్స్: అజింక్య రహానె, అంగ్‌క్రిష్ రఘువంశీ, అనుకుల్ రాయ్, హర్షిత్ రాణా, మనీష్ పాండే, రమణ్‌దీప్ సింగ్, రింకు సింగ్, రోవ్‌మన్ పావెల్, సునీల్ నరైన్, ఉమ్రాన్ మాలిక్, వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి.లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పూర్తి జట్టు ఇదే ÷ఎకుల్ చౌదరి (రూ.2.6 కోట్లు), వానిందు హసరంగా (రూ.2 కోట్లు), అన్రిచ్ నోకియా (రూ.2 కోట్లు), నమన్ తివారీ (రూ.కోటి), అక్షత్ రఘువంశీ (రూ.2.2 కోట్లు), జోష్ ఇంగ్లిస్ (రూ.8.6 కోట్లు). రిటెన్షన్స్: అబ్దుల్ సమద్, ఐడెన్ మార్‌క్రమ్, ఆకాశ్ సింగ్, అర్జున్ టెండూల్కర్ (ట్రేడ్), అర్షిన్ కులకర్ణి, అవేశ్ ఖాన్, ఆయుష్ బదోని, దిగ్వేష్ రాఠీ, హిమ్మత్ సింగ్, మణిమారన్ సిద్దార్థ్, మాథ్యూ బ్రీట్జ్కే, మయాంక్ యాదవ్, మహ్మద్ షమీ (ట్రేడ్), మిచెల్ మార్ష్, మోసిన్ ఖాన్, నికోలస్ పూరన్, ప్రిన్స్ యాదవ్, రిషభ్ పంత్, షాబాజ్ అహ్మద్.చెన్నై సూపర్ కింగ్స్ పూర్తి జట్టు ఇదే ÷ూర్తీక్ శర్మ (రూ. 14.20 కోట్లు), ప్రశాంత్ వీర్ (రూ.14.20 కోట్లు), అకీల్ హొసేన్ (రూ.2 కోట్లు), మాథ్యూ షార్ట్ (రూ.1.5 కోట్లు), అమన్ ఖాన్ (రూ.40 లక్షలు), సర్ఫరాజ్ ఖాన్ (రూ.7 5 లక్షలు), మాట్ హెన్రీ (రూ.2 కోట్లు), రాహు ల్ చాహర్ (రూ.5.2 కోట్లు), జాక్ ఎడ్వర్డ్స్ (రూ.3 కోట్లు), జాక్ ఫౌల్క్స్ (రూ.75 లక్షలు). రిటెన్షన్స్: అన్షు ల్ కాంబోజ్, గుర్జప్నీత్ సింగ్, జేమీ ఓవర్టన్, ఎంఎస్ ధోనీ, ముకేశ్ చౌదరి, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్, రామకృష్ణ ఘోష్, సంజు శాంసన్ (ట్రేడ్), రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబె, శ్రేయస్ గోపాల్, ఖలీల్ అహ్మద్, ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్, ఉర్విల్ పటేల్.



# బాస్టియన్ రెస్టారెంట్‌పై కేసు

## హైకోర్టును ఆశ్రయించిన నటి శిల్పాశెట్టి

బాలీవుడ్ నటి శిల్పా శెట్టికి చెందిన ప్రముఖ రెస్టారెంట్ 'బాస్టియన్' బెంగళూరుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అనుమతించిన సమయం కంటే ఎక్కువసేపు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, అర్ధరాత్రి పార్టీలకు అనుమతించి నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను బెంగళూరు పోలీసులు ఈ రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. అయితే రెస్టారెంట్‌పై కేసు నమోదు చేయడంపై శిల్పశెట్టి తీవ్రంగా స్పందించింది. ఈ రెస్టారెంట్‌పై వచ్చిన వార్తలను శిల్పా శెట్టి ఖండిస్తూ.. బుధవారం సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.తమపై తమ రెస్టారెంట్‌పై వస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారమైనవని. కొందరూ కావాలనే తమ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఈ వివాదానికి క్రిమినల్ రంగు పూస్తున్నారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ ఇప్పటికే తాము హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశాము. ప్రస్తుతం ఈ విషయం కోర్టు పరిధిలో ఉన్నందున మీడియా సంస్థలు సంయమనం పాటించాలని ఆమె కోరారు. తాము దర్యాప్తుకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నామని, దేశ న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని' శిల్పా శెట్టి పేర్కొన్నారు. బిజినెస్‌మెన్ రంజిత్ బింద్రా స్థాపించిన 'బాస్టియన్ హాస్పిటాలిటీ'లో 2019లో పెట్టుబడి పెట్టిన శిల్పా శెట్టికి ఇందులో 50 శాతం



భాగస్వామ్యం ఉంది. బెంగళూరులో అత్యంత ఖరీదైన పబ్‌లలో ఒకటిగా పేరొందిన బాస్టియన్, ఇప్పుడు వరుస వివాదాలతో వార్తల్లో నిలిచింది.

# మరో హిందీ మూవీలో తమన్నా

తెలుగు, తమిళం, హిందీతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా భాటియా. ఈ ఏడాది తెలుగులో ఓదెల 2 చిత్రంలో లీడ్ రోల్‌లో నటించిన తమన్నా.. హిందీ రైడ్ 2లో కామియో రోల్‌లో మెరిసింది. తాజాగా మరో హిందీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది తమన్నా. షాహిద్ కపూర్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఓ రోమియో చిత్రంలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విక్రాంత్ మస్సే, దిశా పటాని, నానా పటేకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ భరద్వాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. బిగ్ బ్జడెట్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రం హిందీ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఓ రోమియో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ భామ ఖాతాలో ఇప్పటికే నాలుగు హిందీ సినిమాలుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది మిల్కీ బ్యూటీ.

# వారణాసి సెట్స్‌కు వస్తా...




## ● రాజమౌళితో హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్

'వారణాసి' మూవీ సెట్‌కు వచ్చి షూటింగ్ చూడవచ్చా? అని హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరూన్ మన తెలుగు దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళిని కోరారు. కామెరూన్ దర్శకత్వంలో రూపొందిన విజువల్ వండర్ 'అవతార్'. ఇప్పటికే రెండు భాగాలు వచ్చిన ఈ మూవీ ఇప్పుడు ముచ్చటగా మూడో భాగం 'అవతార్: ఫైర్ అండ్ యాష్'డిసెంబరు 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'అవతార్' టీమ్ భారత్‌లో వినూత్నంగా ప్రచారానికి తెర తీసింది. దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సహా కొంత మంది సినీ ప్రముఖులకు 'అవతార్ 3'ని చూపించారు. అనంతరం జేమ్స్ కామెరూన్, రాజమౌళి వీడియో కాల్ ద్వారా మాట్లాడుకున్నారు. సినిమా మేకింగ్, పాత్రల తీరు తెన్నుల గురించి ఒకరితోనొకరు చర్చించుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణ సంస్థ విడుదల చేసింది. ఈ సందర్భంగా 'వారణాసి' మూవీ ప్రస్తుత పరిస్థితి గురించి రాజమౌళిని కామెరూన్ అడిగి తెలుసుకున్నారు. ఏడాదిగా షూటింగ్ జరుగుతోందని, మరో ఏడెనిమిది నెలల పాటు షూటింగ్ ఉందని రాజమౌళి వివరించారు. 'వారణాసి' షూటింగ్, సెట్స్ చూడాలని ఉందన్న కామెరూన్.. 'వచ్చి చూడవచ్చా' అని అడిగారు. ఈ మాటతో రాజమౌళి తెగ సంబరపడిపోయారు. 'మీరు రావడం ఎంతో సంతోషకరమైన విషయం. మా 'వారణాసి' టీమ్ మాత్రమే కాదు. మొత్తం సినిమా ఇండస్ట్రీ థ్రిల్ అవుతుంది' అని రాజమౌళి అనగా, 'పులులతో ఏదైనా షూట్ ప్లాన్ చేస్తుంటే చెప్పు' అని కామెరూన్ సరదాగా అనడంతో నవ్వులు వెల్లివిరిశాయి. సెకండ్ యూనిట్‌కైనా కెమెరా పట్టుకుని తాను కొన్ని సీన్స్ తీస్తానని కామెరూన్ చెప్పడం గమనార్హం. ఈ సందర్భంగా ఎస్.ఎస్.రాజమౌళి మాట్లాడుతూ.. 'అందరి కంటే ముందు 'అవతార్: ఫైర్ అండ్ యాష్' చూడటం నిజంగా ఎంతో సంతోషంగా ఉంది. మూవీలో సీక్వెన్స్, విజువల్స్, పాత్రలు తీర్చిదిద్దిన విధానానికి హ్యాట్సాఫ్. మూవీ చూస్తున్నప్పుడు థియేటర్‌లో చిన్న పిల్లాడిలా అయిపోయాను. బయటకు వచ్చాక కూడా అవే ఆలోచనలు వెంటాడాయి. ముఖ్యంగా కథానాయకుడు జేక్ నైతికంగా డైలమాలో పడే సన్నివేశాలు, అతడు తీసుకునే నిర్ణయాలు ఇందులో మరింత అద్భుతంగా చూపించారు. ఇంతకు మించి ఎక్కువ మాట్లాడితే స్పాయిలర్ అవుతుంది. అవతార్ ఫ్రాంచైజీ వెండితెరకు ఒక బెంచ్ మార్క్ అని కొనియాడారు.



# యువదర్శకుడు కెకె కన్నుమూత

టాలీవుడ్‌లో మరో విషాదం చోటుచేసుకుంది. యువ దర్శకుడు కిరణ్ కుమార్ (కేకే) బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. ఆయన మృతితో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కిరణ్ కుమార్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కేజేక్యూ: కింగ్.. జాకీ.. క్వీన్' చిత్రం ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. తన కలల ప్రాజెక్ట్ థియేటర్లలోకి రావడానికి ముందే దర్శకుడు మరణించడం చిత్ర బృందాన్ని మరియు అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. కిరణ్ కుమార్ 2010లో కింగ్ నాగార్జున హీరోగా తెరకెక్కిన 'కేడి' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ సినిమా అప్పట్లో స్టైలిష్ మేకింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. నాగార్జున లాంటి పెద్ద హీరో తనకు అవకాశం ఇవ్వడం వల్లే తాను దర్శకుడిగా ఎదగగలిగానని కిరణ్ కుమార్ ఎప్పుడూ కృతజ్ఞతతో ఉండేవారు. ఇండస్ట్రీలో ఆయనను అందరూ 'కేకే' అని ఆప్యాయంగా పిలుచుకునేవారు. కాగా.. కిరణ్ కుమార్ మృతి పట్ల టాలీవుడ్‌కు చెందిన పలువురు నటీనటులు, దర్శకులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రతిభావంతుడైన దర్శకుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు.

# రొమ్ము క్యాన్సర్ మహిళలకు ఆపేరేషన్లు

## ● సోనూసూద్ మరో బృహత్తర కార్యక్రమం




ఇప్పటికే ఎంతోమందికి సాయం చేసి సోనూసూద్ రియల్ లైఫ్ హీరో అనిపించుకున్నారు. ఆపదలో, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తున్నారు. తాజాగా మరోసారి ఆయన తన మంచి మనసును చాటుకున్నారు. తన ఫౌండేషన్ ద్వారా దేశంలో ఉన్న 500 మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్ చికిత్స చేయించినట్లు వెల్లడించారు. దేశంలోని మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంపై మరింత దృష్టిసారించినట్లు తెలిపారు. మొత్తం 500కి పైగా శస్త్రచికిత్సలు జరిగాయి. 500 మంది మహిళలను మేం కాపాడగలిగాం. వారంతా కొత్త జీవితాన్ని పొందారు. వారి కుటుంబాల్లో ఆనందం నింపినందుకు నేనెంతో సంతోషంగా ఉన్నాను. సమష్టి కృషి ద్వారా మాత్రమే ఇలాంటి గొప్ప పనులు జరుగుతాయని సోనూసూద్ తెలిపారు. వైద్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు చెప్పారు. ఇది ప్రారంభం మాత్రమేనని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో తానెప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. సోనూసూద్ గొప్ప మనసు చాటుకోవడం ఇదే తొలిసారి కాదు. కరోనా సమయం నుంచి ఆయన తరచూ ఇలాంటి పనులు చేస్తూనే ఉన్నారు. సినిమాల్లో విలన్ పాత్రల్లో నటించిన ఆయన లాక్‌డౌన్ కాలంలో వలస కూలీలను తన సొంత ఖర్చులతో సొంతూళ్లకు పంపించడం ద్వారా రియల్ హీరోగా జనం హృదయాల్లో చోటు దక్కించుకున్నారు. ఆ తర్వాత నుంచి సోషల్ మీడియా వేదికగా తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ వారికి సాయం చేస్తున్నారు.




# ఓటిటిలో ఆకట్టుకుంటున్న కాంత

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం కాంత . సెల్వమణి సెల్వరాజ్ డైరెక్షన్‌లో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 14న విడుదలైంది. తమిళంలో కాంత చిత్రానికి సాలిడ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద తన ప్రభావాన్ని చూపించడంలో విఫలమైంది. తెలుగులో మాత్రం ఈ చిత్రాన్ని బోరింగ్‌గా ఫీలయ్యారు. ఈ మూవీ ఓటీటీలో మంచి రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇటీవలే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో పలు ప్రధాన భాషల్లో విడుదలైంది కాంత. తాజా అప్‌డేట్ ప్రకారం కాంత చిత్రానికి ఓపెనింగ్ వీకెండ్‌లో 1.1 మిలియన్ వ్యూస్‌తో అద్భుతమైన స్పందన వచ్చింది. ఓటీటీలో విడుదలైన ఫస్ట్ వీకెండ్‌లో 1 మిలియన్ వ్యూస్ అధిగమించిన 17వ కోలీవుడ్ సినిమాగా కూడా నిలిచింది కాంత. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. సముద్రఖని, రానా కీలక పాత్రల్లో నటించారు. కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరించాడు.